**Sakshi**

# 19 సీటీవో పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

సాక్షి, హైదరాబాద్: వాణిజ్య పన్నుల శాఖలో 19 కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్స్ (సీటీవో) పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. లోకల్ కేడర్, రోస్టర్ పాయింట్లు, అర్హతల వివరాలను వాణిజ్య పన్నుల శాఖ నుంచి స్వీకరించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శిని కోరారు.